# సాంస్కృతిక వారసత్వం పరిరక్షించే దిశగా చర్యలు



5

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 16 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

- ధాన్యం, పత్తి పంట కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దు
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి
- రాష్ట్ర మంత్రి పొంగులేటి

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బైంసా పట్టణంలోని మిగతా 2లో..



## మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

- డిసెంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- ఆత్మీయ సమ్మేళనం సభలో ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, కే ఆర్ నాగరాజు పిలుపు

3





## ఇందిరా మహిళా శక్తి సభ్యులు... పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు 2

## కేంద్ర బాల సాహిత్య కవి సమ్మేళనానికి సునంద హాజరు

- ఖమ్మం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం



3



# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

(మొదటిపేజీ తరువాయి..)

ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్, మార్కెటింగ్, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిశీలించి, పరిష్కరించాలని అధికారులను సూచించారు. జిల్లాలోని అటవీ, ప్రభుత్వ భూముల సర్వేను చేపట్టి, హద్దులను గుర్తించి, సంరక్షించాలని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే నిర్వహించిన వివరాలను రికార్డు రూపంలో సమర్పించాలన్నారు. వరి ధాన్యం, పత్తి పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు నష్టపోకుండా పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సేకరించిన వరి ధాన్యం, పత్తి పంట, రైతుల ఖాతాల్లో జమ చేసిన డబ్బులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటలను అమ్మిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసే విధంగా అధికారులు



చర్యలు చేపట్టాలన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను తప్పకుండా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. సన్న వడ్లపై క్వింటానుకు 500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్ముకోవాలని, రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు జిల్లాలో పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇండ్లు, పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి నిర్వహణ తీరును అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో నిర్వహించిన సర్వేకు సంబంధించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని జనాభా, కుటుంబాలు, ఎన్యుమరేషన్ బ్లాకులు, సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు సంబంధించి వివరాలు అధికారులు మంత్రికి వివరించారు. సర్వే లక్ష్యాలను ప్రజలకు అర్థమయ్యేటట్లు వివరించి సర్వేలో భాగస్వాములను చేయాలని సూచించారు.

అనంతరం బైంసా పట్టణం సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన వారికి ఇండ్లను అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం భైంసా పట్టణంలోని జిన్నింగ్ మిల్ ని సందర్శించి, పంటను అమ్ముకునేందుకు వచ్చిన రైతులు నష్టపోకుండా పంట నాణ్యత, తేమశాతానికి సంబంధించి వివరాలను తెలిపి అధిక లాభాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, మార్కెటింగ్ ఏడి శ్రీనివాస్, డిఎస్ఓ కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, తహసిల్దార్ ప్రవీణ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సభ్యులు... పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ప్రజాభవన్లో జరిగిన అధికారుల సమావేశంలో ఆయన స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాల ఫెడరేషన్ల ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ పవర్ ఉత్పత్తికి త్వరితగతన చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల ఫెడరేషన్లకు అవసర మైన స్థలాలను సేకరించి వారికి లీజుకు ఇవ్వాలని తెలిపారు. సోలార్ పవర్ ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక నిధులకు గాను బ్యాంక ర్లతో సమావేశం ఏర్పాటు చేసి రుణాలు ఇప్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. రుణాల రీ పేమెంట్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు 99 శాతం ప్రగతిని కనబరుస్తున్నారని, వీరికి రుణాలు



ఇచ్చేందుకు బ్యాంకర్లు ఆసక్తిగా ఉన్నారని చెప్పారు . ఇటీవల బ్యాంకర్ల సమావేశం లోనూ స్వయం సహాయక సంఘాల సభ్యులు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు సోలార్ పవర్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీకి బస్సుల సమకూర్చేటువంటి మరిన్ని పథకాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేశామని, వారు కూడా విరివిగా రుణాలు అందించి ఆర్థికంగా ప్రోత్సాహం అందిస్తామని స్పష్టం చేసిన విషయాన్ని డిప్యూటీ సీఎం అధికారులకు వివరించారు. మహిళా సంఘాలకు ఆర్థిక చేయూతను ఇవ్వడం ద్వారా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం ద్వారా సామాజిక మార్పు సాధించేందుకు అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలపడితే గ్రామీణ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అయ్యేందుకు అవకాశం ఏర్పడుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్, SERP సీఈఓ దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, రెడ్కో వైస్ చైర్మన్,ఎండి వావిలాల అనీల తదితరులు పాల్గొన్నారు.

# పలు చోట్ల..మంత్రి తుమ్మల పుట్టిన రోజు వేడుకలు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 14, 09 వ డివిజన్లలో స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్ గారు కేక్ కట్ చేసి తుమ్మల నాగేశ్వరరావు గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ షేక్ అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ... శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా 14,వ డివిజన్లో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది వారికి దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి జిల్లా అభివృద్ధి చేసేందుకు దృఢ సంకల్పాన్ని ఆ దేవుడు ప్రసాదించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు, కామేపల్లి పీఏసీఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, నగర కాంగ్రెస్ నాయకులు కామతం రామకృష్ణ,ఓబీసీ జిల్లా జనరల్ సెక్రటరీ బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, 14 వ డివిజన్ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, తోట ప్రసాద్, షేక్ షరీఫ్, షేక్ మధార్, షేక్ రఫీ, షేక్ కరీమ్,గోరేమియా, బొబ్బిలి గోరేమియా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొత్వాల



కొత్తగూడెం టౌన్, కెరటం న్యూస్

కొత్తగూడెం పట్టణంలో కొత్తగూడెం క్లబ్ ప్రాంగణంలో పునర్నిర్మితమైన శుభమస్తు కల్యాణ మండపాన్ని శుక్రవారం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల కళ్యాణమండపం ద్వారానికి కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు. కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబును క్లబ్ డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

- డిసెంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- ఆత్మీయ సమ్మేళనం సభలో ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కే ఆర్ నాగరాజు పిలుపు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నయా బజార్ కాలేజీ నుండి పాత బస్టాండ్, జడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా మమతా రోడ్డులో గల ఈ ఆర్ ఆర్ ఓయాసిస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు . ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మరియు









మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సభకు ముఖ్యఅతిథిగా చెల్లూరు ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , వర్ధన్నపేట ఎమ్మెల్యే మరియు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషయిన్ అఫ్ మాల టీం రాష్ట్ర అధ్యక్షులు కే ఆర్ నాగరాజు , మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జీ చెన్నయ్యలు హాజరైనరు . ఈ సభకు అధ్యక్షులుగా పల్లా రాజశేఖర్ అడ్వకేట్ , కన్వీనర్ గుంతేటి వీరభద్రం వహించారు. దీనిలో మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ డి సర్వైయ్య , సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర్ కాంబ్లే , టీం రాష్ట్ర కార్యదర్శి మేకల రవీందర్ , డాక్టర్ గోపీనాథ్ , భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు మందాల భాస్కర్ , ప్రముఖ గాయకులు రెంజర్ల రాజేష్ , పిల్లి బాలరాజు, తలమల హుస్సేన్ , ఉద్యోగుల సంఘం నాయకులు , జంగం లక్ష్మణరావు , ముత్తమాల ప్రసాదు కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించినారు . స్వర్ణకుమారి , విజయలక్ష్మి , డాక్టర్ బాబు రత్నాకర్ తదితరులు హాజరయ్యి ప్రసంగించినారు . ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నాయకులు హాజరైనారు . వీరితో పాటు వివిధ ప్రాంతాల నుండి మాల మహానాడు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైనారు . మాలల ఆత్మగౌరవం కోసం ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాల అస్తిత్వానికి దెబ్బగా ఉండే కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండి చైతన్యవంతమై , శక్తిని నిరూపించుకొని , మనకు రావాల్సిన హక్కులు సాధన కొరకు పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమం ఎవరికీ వ్యతిరేకం కాదని కేవలం మాలలు ఆత్మగౌరవం కోసమే ఉద్యమించాలని పలువురు తెలియజేశారు . దీనిలో జగన్ సాయిబాబ , సురేష్ , రత్తయ్య , శంకర్ , కృష్ణ శ్రీనివాస్ మొదలకు వారు హాజరైనారు..

# అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 17 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడంజరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా



కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందుగా వెళ్లి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని అన్నారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓఎంఆర్ షీట్లను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావు పరీక్షల నిర్వహణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేంద్ర బాల సాహిత్య కవి సమ్మేళనానికి సునంద హాజరు

- ఖమ్మం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేంద్ర బాల సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో నిర్వహించిన బాల సాహిత్య కవి సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఇరు తెలుగు రాష్ట్రాల తరుపున ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ బాల సాహితీ వేత్త, ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునంద ఒక్కరే హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సునంద హిందీ, ఇంగ్లీష్, తెలుగులో గానం చేసిన బాల గేయాలు సాహితీ వేత్తల నుండి ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని బాల సాహిత్య అకాడమీ అధ్యక్షులు మాధవ్ కౌశిక్, ఉపాధ్యక్షులు కుముద్ శర్మ నిర్వహించారు. దఈ కార్యక్రమంలో లతా హిరాని (గుజరాతీ), సురేంద్ర విక్రమ్ (హిందీ), కోసినామ్ మంగోల్ (మణిపురి), షోహబ్ నిజాం (ఉర్దూ) పాల్గొన్నారు.

# నేరడలో నన్నక కోటయ్య నూతన గృహ ప్రవేశం

- హాజరైన రాజకీయ నాయకులు





**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

చింతకాని సొసైటీ డైరెక్టర్ నన్నక కోటయ్య నూతన ఇంటి గృహప్రవేశం మరియు సత్యనారాయణ స్వామి వ్రతము సందర్భంగా నేరడ గ్రామంలో వారి నూతన గృహ ప్రవేశం కు విచ్చేసి ఆశీర్వదించిన మదిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, నేరడ మాజీ సర్పంచ్ మంకెన రమేష్, బిక్కసాని దామోదర్, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, తాత ప్రసాద్, బొడ్డు వెంకటరామయ్య, నన్నక గోపాల్ రావు, మాజీ సర్పంచ్ కిలారి సూర్యప్రకాష్ రావు, ఆళ్ల పానకాల రావు, గడ్డం శ్రీను, వేముల నర్సయ్య, నన్నక రామయ్య, సరిపూడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మాలల సత్తా చూపుదాం...

- డిసెంబర్1న లక్షలాదిగా తరలిరండి...
- ఎమ్మెల్యేలు వివేక్, నాగరాజు పిలుపు
- పల్లా రాజశేఖర్ సారధ్యంలో మాలల సమావేశం గ్రాండ్ సక్సెస్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం లో జరిగిన మాల మహానాడు ఆత్మీయ సమ్మేళనం గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాల మహానాడు ప్రతినిధులు, ముఖ్య నాయకులు, ఉద్యోగులు, రాజకీయ, వైద్య రంగాలకు చెందిన ప్రముఖులు, జర్నలిస్టులు భారీగా తరలివచ్చారు. మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ నాగరాజు ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు రేంజర్ల రాజేష్, రాష్ట్రం లోని వివిధ హోదాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసిన మాల మహానాడు సామాజిక ఉద్యోగులు, డాక్టర్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పల్లా రాజశేఖర్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణతో మాల, మాల ఉప కులాలకు ఎలాంటి అన్యాయం జరుగుతుందని వివరించారు. ఉద్యమించకపోతే చరిత్ర హీనులుగా.. మాల సామాజిక వర్గం భవిష్యత్ తరాలకు ద్రోహులుగా మిగులుతామని డిసెంబర్ 1న హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అత్యంత కీలక సమావేశానికి మాల సామాజిక వర్గం ప్రతి ఇంటి నుండి ఒకరు చొప్పున లక్షలాదిగా మాల కదిలి రావాలని పిలుపునిచ్చారు.

**భారీ ర్యాలీగా వేదిక వద్దకు....**

నయా బజార్ కాలేజీ నుండి పాత బస్టాండ్, జడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా మమతా రోడ్డులో గల ఈ ఆర్ ఆర్ ఓయాసిస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు . ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మరియు మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సభ కు ముఖ్యఅతిథిగా చెన్నూరు ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , వర్ధన్నపేట ఎమ్మెల్యే మరియు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషయిన్ అఫ్ మాల టీం రాష్ట్ర అధ్యక్షులు కే ఆర్ నాగరాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జీ చెన్నయ్య లు హాజరైనారు. ఈ సభకు అధ్యక్షులుగా పల్లా రాజశేఖర్ అడ్వకేట్, కన్వీనర్ గుంతేటి వీరభద్రం వహించారు. దీనిలో మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ డి సర్వయ్య, సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షు లు దిగంబర్ కాంబ్లే , టీం రాష్ట్ర కార్యదర్శి మేకల రవీందర్, డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్, కెరటం మీడియా ఇంచార్జీ, ఫ్రీలాన్స్ జర్నలిస్టు వనం నాగయ్య, న్యాయవాదులు మర్రి ప్రకాష్, భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు మందాల భాస్కర్, ప్రముఖ గాయకులు రెంజర్ల రాజేష్ , పిల్లి బాలరాజు, తలమల హుస్సేన్ , ఉద్యోగుల సంఘం నాయకులు , జంగం లక్ష్మణరావు , ముత్తమాల ప్రసాదు కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించినారు. డా. స్వర్ణకుమారి, విజయలక్ష్మి , డాక్టర్ బాబు రత్నాకర్ తదితరులు హాజరయ్యి ప్రసంగించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నాయకులు హాజరైనారు. వీరితో పాటు వివిధ ప్రాంతాల నుండి మాల మహానాడు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైనారు. మాలల ఆత్మగౌరవం కోసం ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాల అస్తిత్వానికి దెబ్బగా ఉండే కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండి చైతన్యవంతమై, శక్తిని నిరూపించుకొని, మనకు రావాల్సిన హక్కులు సాధన కొరకు పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఎవరికీ వ్యతిరేకం కాదని కేవలం మాలలు ఆత్మగౌరవం కోసమే ఉద్యమించాలని పలువురు తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో దీనిలో జగన్ సాయిబాబ, సురేష్, రత్తయ్య , శంకర్, కృష్ణ శ్రీనివాస్ మొదలకు వారు హాజరైనారు .

# లగచర్ల ఫార్మాపై రాజకీయం తగదు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఇటీవల లగచర్లలో ఫార్మా పరిశ్రమ కు సంబంధించి , రాజకీయాలు తగదని అధికార పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ రైతులను పావులుగా చేసుకొని సమస్యను జఠిలం చేయడం మంచిది కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బానోతు బద్రు నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఫార్మా అంశం ను ఘర్షణాత్మక రూపంలో తీసుకొని పోవడం ఎవరికి మంచిది కాదని , ఈ విషయంలో రైతులు బలి పశు వులుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులపై దాడి పాల్పడటం ఏ మాత్రం సమంజసం కాదని , పార్టీలు కూడా ఈ విషయాన్ని మరింత విషమ సమస్యగా మారే వాతావరణాన్ని



సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు. అఖిలపక్ష పార్టీలు , రైతులు , ప్రజాసంఘాల బాధ్యులు , స్థానిక ప్రజా ప్రతినిధులు ఇలా అందరి ఏకాభిప్రాయం తో ఫార్మా పై ఒక నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు. ఇటీవల కాలంలో ప్రతి చిన్న అంశంలో రాజకీయాలు చేయడం సాధారణంగా మారిందని ఇలాంటి వైఖరి విడనాడాలని సూచించారు. ఇప్పటికైనా సమస్యను రాజకీయం చేయడం గాని , మరిన్ని దాడులకు అవకాశం కల్పించడం సరి కాదన్నారు. ప్రజాస్వామ్య , ప్రజా ప్రభుత్వం తమదని కాంగ్రెస్ నాయకులు మంత్రులు మాటలు చెప్పకుండా చేతల్లో చూపిస్తే మంచిదని అన్నారు. అదేవిధంగా గ్రామంలో పౌర సేవలకు అంతరాయం కలిగించడం భయాందోళన కలిగించడం క్షమించరాని విషయం అన్నారు . సమస్యను త్వరగా పరిష్కరించాలని చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సానుకూల వైఖరితో చర్చలు చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 15** : దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయమార్కెటింగ్ కో ఆపరేటివ్ చేనేత, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రం లక్ష్మీనగరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకొన్నారు అనంతరం నాయకులు మాట్లాడుతు ప్రజా నాయకులు అభివృద్ధి ప్రధాత శ్రీతుమ్మల నాగేశ్వరరావు తెలుగు రాష్ట్రాలకు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. నిర్విరామంగా సేవలు చేస్తూ ఉండే ఆయన గొప్పతనానికి హృదయపూర్వక ధన్యవాదములు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లంక శ్రీనివాసరావు (అబ్బులు )మాజీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు( శివాజీ) సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి గడ్డం బాలాజీ కెల్లా శేఖర్ అర్జున్ శ్రీధర్ డింగి కన్నా తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీనగరంలో పెట్రోల్ బంక్'ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 15** : దుమ్ముగూడెం మండల కేంద్రం పరిధిలోని లక్ష్మీనగరం లో నూతనంగా ఏర్పాటుచేసిన జియో పెట్రోల్ బంక్ ( సాగర్ ఫిల్లింగ్ స్టేషన్ )ని శు క్రవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మండల ప్రజలకు వాహనదారులకు మరో పెట్రోల్ బంక్ అందుబాటులోకి రావడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. బంకు నిర్వాహకులు రైతులకు మండల ప్రజలకు వాహనదారులకు బంకు ద్వారా మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు మండలానికి చెందిన పలువురు ప్రముఖులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికునార్ బంకు యజమాని తావూర్యా వారి కుటుంబ సభ్యులు. లక్ష్మీనగరం మాజీ ఉప సర్పంచ్ గుడ్ల రామ్మోహన్ రెడ్డి సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి గడ్డం బాలాజీ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారసత్వం పరిరక్షించే దిశగా చర్యలు

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గిరిజన సాంస్కృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ధర్తి ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము సందర్భంగా స్థానిక గిరిజన భవన్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పాల్గొని, ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ, గిరిజన సాంస్కృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి , దేశ చరిత్ర సంస్కృతి లో గిరిజన సమాజాల సహకారాన్ని స్మరించుకునేందుకు భారత దేశ ప్రభుత్వం నవంబర్ 15వ తేదీన జన జాతీయ గౌరవ దివాస్ గా నిర్వహిస్తుందని, ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతి నాడు ఈ వేడుకలు జరుగుతాయని తెలిపారు. ధర్తీ



అబా భగవాన్ బిర్సా ముండా 19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఆదివాసి ప్రజా



నాయకుడు, ఈయన నేతృత్వంలో ఉల్గులాన్ ఒక గొప్ప ఉద్యమం నడిచిందని అన్నారు. 1875 నవంబర్ 15న జార?ండ్ రాష్ట్రం రాంచీలో ఉలీహతు గ్రామంలో జన్మించారని తెలిపారు. బ్రిటిష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించి పోరాటం చేశారని అన్నారు. ప్రస్తుత సంవత్సరం 4వ జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు నిర్వహించుకుంటున్నామని, మన తెలంగాణ



రాష్ట్రంలో గిరిజన సంక్షేమం గురించి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బడ్జెట్లో ఎస్టీల ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 17 వేల 56 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దరి అభ జాతీయ గ్రామీణ ఉత్కర్ష యోజన క్రింద గిరిజన జనాభా అధికంగా ఉండే గ్రామాల్లో ఆరోగ్యం, విద్య జీవనోపాధి వంటి కీలక రంగాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వేడుకల్లో చేపట్టిన గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారులు జహీరుద్దీన్, సత్యవతి, గిరిజన సంఘం అధ్యక్షులు భూక్యా వీరభద్రం, సంత్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బి. కిషన్ నాయక్, ఏసీఎంఓ రాములు, జీసీసి మేనేజర్, గిరిజన సంఘాల నాయకులు మంగ్య నాయక్, బి. శోభన్ నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 15:** భగవాన్ బిర్సా ముండా150వ జయంతి వేడుకలను దుమ్ముగూడెం మండలంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జరుపుకున్నారు మండల కేంద్రం లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాలలో నిర్వహించిన జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి సంఘాల నాయకులు బీర్స ముండా దాదా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసి సంఘం డివిజన్ నాయకులు సోందె మల్లుదొర గిరిజన సంఘం నాయకులు సరియం కోటేశ్వరరావులు మాట్లాడుతూ ఆదివాసీల్లో పోరాట భావాలను రగిలించిన విప్లవ వీరుడని బ్రిటిష్ లకు వ్యతిరేకంగా పోరాడిన స్వతంత్ర సమరయోధుడు అని కొనియాడారు. భగవాన్ బిర్సా ముండా దాదా యుక్త వయసులోనే ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడిన ఆదివాసుల ఆరాధ్య దైవం అని అన్నారు. ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు ఆదివాసుల జీవన స్థితిగతుల కోసం ఆదివాసిల అస్తిత్వం కోసం ఆదివాసీల హక్కుల కొరకు ఆదివాసిల చట్టాలు అమలు కోసం చట్టాల రక్షణ కోసం ప్రతి ఆదివాసి పోరాటం చేయడమే బీర్సా ముండాకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. బీర్సా ముండా జయంతి సందర్భంగా పర్ణశాల కొత్తపల్లి చిన్న నల్లబల్లి ఆర్లగూడెం గ్రామపంచాయతీలలో జయంతి వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పర్ణశాల పిసా కార్యదర్శి వాగే రాజేశ్వరి మాజీ ఉప సర్పంచ్ వాగే ఖాదర్ బాబు పోడియం వెంకటరమణ మాజీ వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ మీడియం జయ తునికి కామేశ్వరరావు ఏఎన్ఎం పూసం భూలక్ష్మి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు. విద్యార్థులు నాయకులు కురసం వీరస్వామి కూరం బొర్రయ్య కారం గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# యస్.బి.ఐ.టి. తో బహుళజాతి సంస్థ హనీవెల్ అవగాహనా ఒప్పందం

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ హనీవెల్ తో తమ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేసారు. హైదరాబాదులో గురువారం ఐ.సి.టి. అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రిడ్జ్ సదస్సులో ఈ మేరకు ఒప్పంద ప్రతాన్ని అందుకున్నారు. ఈ యమ్.ఒ.యు. ద్వారా అత్యాధునిక కోర్సుల పై తమ విద్యార్థులకు శిక్షణను అందిస్తారని వారు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఐ.సి.టి. అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే బ్రిడ్జ్ సదస్సుకు బహుళజాతి కంపెనీలు మరియు రాష్ట్రానికి చెందిన వివిధ అనుబంధ కళాశాలలు సంయుక్తంగా పాల్గొం టాయని, ప్రతిభ కనబరచిన కళాశాలలకు




అందించే సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను తమ కళాశాల అందుకున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపా రు. హనీవెల్ స్టూడెంట్ యమప వర్మెంట్ ప్రోగామ్ లో భాగంగా అడ్వాన్స్ ఐటి స్కిల్స్ శిక్షణే ధ్యేయంగా నిర్వహించే ఈ కార్యక్రమ లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏ.ఐ., క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక కోర్సులపై అవగాహనా కల్పిస్తామని వారు తెలిపారు. తమిళనాడు ఐ.టి. శాఖామంత్రి పళనివేల్ త్యాగరాజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ అందుకోవటం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. రానున్న రోజులలో ఐ.సి.టి. అకాడమీ మరియు హనీవెల్ వారి సహకారంతో జరిగే శిక్షణా కార్యక్రమాల వల్ల తమ విద్యార్థులు బహుళజాతి కంపెనీల ప్లేస్మెంట్కు సిద్ధపడతారని వారు అభిప్రాయం ద్దారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.టి. అకాడమీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ కుమార్ జయంత్, సి.ఇ.ఒ. వి. శ్రీకాంత్, స్టేట్ హెడ్ గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళా భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 15:** కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని ప్రధాన ఆలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడాయి.మహిళలు భక్తిశ్రద్ధలతో మహిళలు కార్తీక పౌర్ణమిని జరుపుకున్నారు. తెల్లవా రుజామున 4 గంటల నుండి పర్ణశాల పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలను ఆచరించి భక్తిశ్రద్ధలతో ఆయా గ్రామాలలో గల దేవాలయాలలో కార్తీక దీపాలను వెలిగించారు. చిన్న బండిలో గ్రామంలో గల అలివేలు మంగతాయారు ఆలయం ఆవరణలో



గల పుట్టలో నాగేంద్ర స్వామికి మహిళలు భక్తిశ్రద్ధలతో పాలు పోశారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి తెల్లం సీతమ్మ, భద్రాచలం పట్టణానికి చెందిన పాత కూరగాయల మార్కెట్కు చెందిన ప్రముఖ వ్యాపారి యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బిల్లిపెల్లి శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, బూస రమేష్, పొగాకు నారాయణ, పూదోట సూరిబాబు, సోషల్ మీడియా జిల్లా నాయకులు కనుబుద్ది దేవా కొమ్ము రంజిత్ కొమ్ము సురేందర్, చిర్రాని చంద్రశేఖర్, కొమ్ము సురేష్, బిల్లిపెల్లి రాము, బుట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.